విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

గురువారం 23, మే- 2024 | 8 పేజీలు

శ్రీవారి సన్నిధిలో హీరోయిన్ సుమన్‌రెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: సింహాద్రిపురంలో నూతనంగా నిర్మించిన శ్రీవారి ఆలయంలో సినిమా హీరోయిన్ సుమన్‌రెడ్డి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుమన్‌రెడ్డి మాట్లాడుతూ తాను డియర్ ఉమా అన్న సినిమా నిర్మిస్తున్నా నన్నారు. తానే నిర్మాతగా హీరోయిన్‌గా చేస్తు న్న ఈ సినిమా త్వరలో విడుదల చేస్తా మన్నారు. చక్కటి కుటుంబ కథా చిత్రం అన్నారు. ప్రేక్షకులు తమ సినిమాను ఆదరి స్తారని సుమన్‌రెడ్డి కోరారు. ఆమె వెంట ప్రముఖ వ్యాపార వేత్త హుసేన్ పీరా, ఓబులరెడ్డి, నిఖిల్ తదితరులు ఉన్నారు.

పారదర్శకంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియ : కలెక్టర్ వి.విజయ్ రామరాజు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని సజావుగా, పారదర్శకంగా, పటిష్టంగా నిర్వహించేందుకు.. కౌంటింగ్ కేంద్రంలో నిరంతర నిఘా కెమెరాలు, ప్రత్యేక భద్రతా చర్యలను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలులో.. సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు, ఎంసీసీ అమలు, 144 సెక్షన్ పాటింపుపై జిల్లా ఎలెక్షన్ కంట్రోల్ రూమ్ ప్రత్యేక పర్యవేక్షకులు, కడప నగర కమీషనర్ ప్రవీణ్ చంద్ తో కలిసి.. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు సహకరించిన రాజకీయ పార్టీల ప్రతినిధులందరికీ ధన్యవాదాలు తెలుపుకుం టున్నామన్నారు. ఎన్నికల ప్రక్రియలో చివరి ఘట్టం అయిన ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని జూన్ 4వ తేదీన ఎంతో పటిష్టంగా పారదర్శకంగా, శాంతి యుతంగా నిర్వహించేందుకు అన్నిరకాల భద్రతా చర్యలను చేప ట్టడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో

మొత్తం 13,04,256 ఓట్లతో 79.57% పోలింగ్ టర్న్ అవుట్ నమోదయిందన్నారు. అలాగే పోస్టల్ బ్యాలెట్ ద్వారా జిల్లాలో అసెంబ్లీ నియోజకవర్గాలకు 22,669, కడప పార్లమెంట్‌కు 22,657 ఓట్లు పోలయ్యాయన్నారు. కడప రిమ్స్ సమీపంలోని మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఉర్దూ నేషనల్ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూముల్లో.. పోస్టల్ బ్యాలెట్ ఓట్లతో పాటు, పోలింగ్ కేంద్రాల్లో పోలైన ఓట్లతో నిక్షిప్తమైన ఈవిఎంలను అత్యంత సురక్షితంగా భద్రపరచడం జరిగిందన్నారు. కౌంటింగ్ కేంద్రంలో మొత్తం 112 సీసీ కెమెరాల నిఘాలో ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. పార్లమెంటు, ప్రతి అసెంబ్లీ సెగ్మెంటులకు 14 చొప్పున ఈవిఎం టేబుళ్లను అలాగే పోస్టల్ బ్యాలెట్‌కు కూడా 14 టేబుళ్లను ఏర్పాటు చేయడమైనదన్నారు. 124-బద్వేలు నియోజకవర్గానికి సంబంధించి 272 పోలింగ్ స్టేషన్ల పోలింగ్స్‌కు గాను 20 కౌంటింగ్ రౌండ్లు, 126- కడపకు సంబంధించి 287 పోలింగ్ స్టేషన్లకు 21 కౌంటింగ్ రౌండ్లు, 129-పులివెందులకు 301 పోలింగ్ స్టేషన్లకు 22 రౌండ్లు, 130-కమలాపురంకు 251 పోలింగ్ స్టేషన్లకు గాను 18 రౌండ్లు, 131- జమ్మలమడుగుకు 315 పోలింగ్ స్టేషన్లకు గాను 23.రౌండ్లు, 132-ప్రొద్దుటూరు 268 పోలింగ్ స్టేషన్లకు గాను 20 రౌండ్లు, 133-మైదుకూరు అసెంబ్లీ 269 పోలింగ్ స్టేషన్లకు గాను 20 కౌంటింగ్ రౌండ్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ నెల 25న కౌంటింగ్ స్టాఫ్ కు మొదటి రాండమైజేషన్, జూన్ 2న రెండవ రాండమైజేషన్, అలాగే 4వ తేదీ కౌంటింగ్ రోజున ఉదయం 5 గంటలకు 3వ రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఈ కౌంటింగ్ ప్రక్రియ అంత కూడా

2

ఆర్థిక సమస్యలతో రైతు ఆత్మహత్య

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని చౌదరవారిపల్లె దళిత గ్రామానికి చెందిన చదివిన చదువుకు ఉద్యోగం రాకపోవడంతో తండ్రితో కలిసి వ్యవసాయం చేస్తూ ఉండే క్రమంలో వ్యవసాయానికి అప్పులు చేయడం, తీర్చలేని పరిస్థితిలో ఆర్థిక సమస్యలతో మన స్థాపానికి గురై సోమవారం పొలం కొరకు తీసుకువచ్చిన గడ్డిమందు ప్రవీణ్‌కుమార్ సేవించి ఇంటికి రావడంతో గమనించిన భార్య అనిత, భర్త తల్లిదండ్రులకు విశయం తెలియజేయడంతో పాటు హుటా హుటీన ఓ ప్రైవేట్ వాహణ సాయంతో కడప రిమ్స్‌కు తరలించారు. అక్కడ పరిస్థితి విశమించడంతో మెరుగైన వైద్యం కొరకు తిరుపతి స్విమ్స్‌కు తీసుకెళ్లడం జరిగిందని మృతుని తండ్రి యం.దేవరాజు పేర్కొన్నారు. మంగళవారం చికిత్స నిర్వహిస్తున్న క్రమంలో మధ్యాహ్నం 2:30 గంటల ప్రాంతంలో మీతి చెందినట్లు వైద్యులు తెలిపారు. అనంతరం పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని మృతుని భార్య, తల్లిదండ్రులకు అప్పగించారు. మృతునికి భార్యతో పాటు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. చిన్న వయసులోనే అకాల మృతి చెందడంతో గ్రామంలోని రక్తసంబంధీకులతో పాటు బంధువులు శోకసంద్రంలో మునిగారు. ఆర్థిక సమస్యలతో మృతిచెందిన మాగిపోగు ప్రవీణ్ కుమార్ భార్యతో పాటు కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ధీమా ఇవ్వని బీమా..!4లక్షలమంది సభ్యులున్నా..సాయం సున్నా!

కార్మికులకు కానరాని అభయం..2020 నుంచి సాయం శూన్యం..!

విశాలాంధ్ర-యర్రగుంట్ల : భవన నిర్మాణ రంగంలోని కార్మికులు ఏ రోజుకారోజు కష్టాన్నే నమ్ముకొని జీవనం సాగిస్తుంటారు. ఎక్కువ మంది ఈ రంగంలోనే ఉపాధిని పొందుతున్నారు. ఈ జీవనయానంలోఏదైనా ప్రమాదం జరిగినా, అనారోగ్యం వలన చనిపోయినా..ఇతర కారణాల వల్ల వైకల్యం పొందినా..ఆ కుటుంబం రోడ్డున పడినట్లే. శ్వేదాన్ని చిందించి సంపాదించిన డబ్బుతో కుటుంబాన్ని పోషించుకోవడమే కష్టంగా మారుతున్న నేడు ఏదైనా జరగరానిది జరిగి నష్టం కలిగితే ఆ కుటుంబాన్ని ఆదుకోవాల్సిన ప్రభుత్వం సకాలంలో స్పందించడం లేదు.భవన నిర్మాణ కార్మికుల శ్రేయస్సుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక పథకాలు అమలు చేస్తున్నాయి. వారి సంక్షేమానికి ప్రత్యేక బోర్డు కూడా ఏర్పాటు చేశారు. నాలుగేళ్లుగా ఈ బోర్డు కేవలం పేరుకే పరిమితమైంది తప్ప కార్మికుల సంక్షేమానికి ఉపయోగపడం లేదు. 2020 నుండి రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి నిధులు అందకపోవడంతో కార్మికులకు ఒక్క పైసా కూడా కష్టకాలంలో చెల్లించలేని దుస్థితి నెలకొంది. భవన నిర్మాణ రంగంలోని మేస్త్రీలు, స్లాబ్ వర్కర్లు, వడ్రంగి, ఎలక్ట్రీషియన్లు, పాలీష్ కట్టింగ్ వర్కర్లు, పెయింటర్లు, పీఓపీ వర్కర్లు ఇలా 62 విభాగాలకు చెందిన వారు ఉమ్మడి కడప జిల్లాలో సుమారు 4లక్షల మంది కార్మికులు కార్మిక సంఘాలలో సభ్యులుగా ఉన్నట్లు ఓ

2

ఔషదగుణాల రేడు.. అల్లనేరేడు

విశాలాంధ్ర-పులివెందుల: అల్లనేరేడు పండ్లకు ఔషదగుణాల రేడు (రాజు) అని పిలుస్తారు. సమయం సందర్భంగా రావడంతో అవి ఇప్పుడు మార్కెట్‌లోకి వచ్చేశాయి. సీజన్ ఇప్పుడే ప్రారంభంకాడంతో వాటి ధరలు కూడా అమోఘంగా ఉన్నాయి. ప్రస్తుతం కిలో రూ.200లు చొప్పున క్రయ, విక్రయాలు సాగిస్తున్నారు. ఇవి చికెన్ ధరలతో సమానంగా తూగుతున్నాయి. మరికొన్నాళ్ల తర్వాత వీటి ధరలు తగ్గే అవకాశం ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. సాధారణంగా ఒకప్పుడు ఇవి వాగులు, వంకలు, దిన్నెలు, నదీ పరివాహక ప్రాంతాలల్లో వీటి సంపద కనిపిచేది. కాలాగుణంగా ఇవి అంతరించిపోయాయి. ప్రస్తుతం సాగు ద్వారా అలనేరేడు పెంపకం చేపడుతున్నారు. వీటిని కూడా ఇతర ప్రాంతాల నుంచి తెప్పించి విక్రయాలు సాగిస్తున్నట్లు వ్యాపారులు చెబుతున్నారు. అల్లరినేరేడు ఒక పెద్దవృక్షం. దీని శాస్త్రీయనామం నైజీజియం క్యూమిని అని పిలుస్తారు. ఇది మిర్దేసి కుటుంబానికి చెందినదిగా శాస్త్రవేత్తలు చెబుతున్నారు. భారతదేశానికి పోర్చుగీసు వారు వచ్చిన సమయంలో ఈ విత్తనానిన బెజిల్‌కు తీసుకుని వెళ్లినట్లు తెలుస్తోంది. అల్లనేరేడు చెట్లు వంద సంవత్సరాల వరకు జీవిస్తుందని తెలుస్తోంది. సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రకృతి

సిద్ధంగా లభించే పదార్థాలలో ఎంచుకుంటే చాలు అలాంటి పండ్లలలో నేరేడు కూడా ఒకటి. నోట్లో వేసుకోగానే అట్టే కరిగిపోయే ఈ పండు పోషకాల గని అంటారు. . ఆనారోగ్యాల నివారణి నేరేడు శక్తి అందిస్తుందని వైద్యులు చెబుతున్నారు. ఆరోగ్యానికి మేలు చేయడమే కాకుండా కొన్ని రకాల రోగాలను నియంత్రంచే శక్తి నేరేడుకు ఉంది. పడేకాదు ఆకులు, బెరడు కూడా శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. జిగల విచేచనాలతో బాధపడే వారికి నేరేడు పండ్ల రసాన్ని

2

ఔషదగుణాల రేడు.. అల్లనేరేడు

(మొదటి పేజీ తరు వాయి)

రెండు నుంచి మూడు చెంచాల చొప్పున ఇవ్వాలి, రోగికి శక్తితో పాటు పేగుల కదలికలు నియంత్రణంలో ఉంటాయని డాక్టర్లు తెలిపారు. కాలేయం పనితురు క్రమబద్దీకరించడానికి లేదా శుభ్రపరచడానికి నేరేడు దివ్యవ ఔషదంలా పనిచేస్తుందని కొన్ని అధ్యయనాలు తేల్చాయి. ఈ పండులోని యాంటీఈ ఆక్సిడెంట్లు మెదడుకు గుండెకు ఔషదంగా పనిచేస్తాయని వైద్యులు తెలిపారు. అల్లనేరేడు పండ్లు ఎన్నో విధాలుగా మనిషి ఆరోగ్యానికి దోహదంచేస్తాయి. చెట్లు ఆకులు, బెరుడు గింజలు కూడా ఎంతో మేలుచేస్తాయి. ఆకులు నేరేడు ఆకులతో చేసే కషాయం బాక్టిరియల్ వైరల్ ఇన్ఫెక్షన్లు రాకుండా కాపాడుతుంద. ఆకుల్ని దంచి కషాయంగా కాచి పుక్కిలిస్తే దంతాలు కదలడం చిగుళ్లు వాపులు వంటి త్వరగా నయమవుతాయని వైద్యులు చెబుతున్నారు. భోజనం అనంతరం గంట తర్వాత ఈ పండ్లు తీసుకుంటే ఆహారం జీర్ణమవుతుంది. మలబద్దకం సమస్యతో పాటు నోట్లో వెగటుగా ఉంటుంది. ఇలా ఎన్నో విధాలుగా ఉపయోయపడే అల్లనేరేడు పెంపకం చేపట్టాల్సిన అవసరం ఉంది. ప్రస్తుత పరిస్థితుల్లో బిపి, షుగర్ వంటి వ్యాధులతో బాధపడేవారు ఎక్కువగా ఉన్నారు. ప్రకృతి సిద్దంగా లభించే పండ్లు తినడం వల్ల ఆరోగ్యం కుదుట పడుతుంది. వీటిని సాగు చేసే ప్రభుత్వం ప్రోత్సహించాల్సిన ఉంది. సాగుకు ఉచిత విత్తనాలు, రాయితీపై ఎరువులు తదితర వాటిని ప్రభుత్వం అందిస్తే రైతులు కూడా ఉత్సాహంగా సాగుకు ఉపక్రమిస్తారు. ఆ దిశగా ప్రభుత్వం చొరవ చూపాలని రైతులు కోరుతున్నారు.

4లక్షలమంది సభ్యులున్నా..సాయం సున్నా!

(మొదటి పేజీ తరు వాయి)

అంచనా. వీరంతా రూ.110 చొప్పున బీమా చెల్లించి సభ్యులుగా చేరారు. వారు బీమా కోసం చెల్లించిన మొత్తమే రూ.కోట్లలో ఉంటుంది. బీమా చెల్లించిన కార్మికుడు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.5.20లక్షలు, సాధారణ మరణానికి రూ.80వేలు, శాశ్వత వైకల్యానికి రూ.5లక్షలు, పిల్ల కాన్పులకు రూ.20వేలు (రెండు కాన్పులకు), వైకల్యం, అనారోగ్యం బారిన పడి పని చేయలేని కార్మికులకు రోజుకు రూ.200 చొప్పున నెలకు గరిష్టంగా రూ.6వేలు, చికిత్సకు కొంత మొత్తం చెల్లించాలి. గత ప్రభుత్వ హయాంలో బీమా సొమ్ము సక్రమంగానే అందేది. వైకాపా అధికారంలోకి వచ్చిన వెంటనే ఇసుక విక్రమాల నిషేధంతో భవన నిర్మాణ రంగంలోని కార్మికులకు కష్టాలు మొదలయ్యాయి. ఉపాధికి దూరమయ్యారు. మరోవైపు 2020లో కోవిడ్ మహమ్మారి విజృంభణతో ఈ రంగం కుదేలైంది. ఇలాంటి సమయంలో కార్మికులు ఎన్నో ఇబ్బందులు పడ్డారు. కొందరు కోవిడ్‌తో మృతి చెందారు. కష్టాల్లో ఉన్న కార్మికులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం వద్ద వున్న రూ.900 కోట్ల బీమా సొమ్మును సొంత అవసరాలకు మళ్లించింది. కార్మికులు మరణించినా, గాయపడినా, రోగాల బారిన పడ్డా, పిల్లల వివాహాలకు, ప్రసవాలకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సాయం అందలేదు. వైఎస్ఆర్ బీమా కింద సాయం పొందని వారికి మాత్రమే తాము సాయం చేస్తామని సంక్షేమ బోర్డు అంటోంది.

ఓట్ల లెక్కింపు ప్రక్రియ : కలెక్టర్ వి.విజయ్ రామరాజు

(మొదటి పేజీ తరు వాయి)

ఎన్నికల సాధారణ/ కౌంటింగ్ పరిశీలకులు, రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, కౌంటింగ్ ఏజెంట్ల సమక్షంలో జరుగుతుందన్నారు.కౌంటింగ్ ప్రక్రియ జూన్ 4న ఉదయం 8 గంటల నుండి ప్రారంభమవుతుందని, కౌంటింగ్ ఏజెంట్లు ఉదయం 7 గంటలలోపు కౌంటింగ్ కేంద్రానికి చేరుకోవాలన్నారు. కౌంటింగ్ కేంద్రం/హాల్‌లోకి అభ్యర్థి లేదా కౌంటింగ్ ఏజెంట్ ఒక్కరికి మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. సర్పంచ్, మేయర్, ఇతర కార్పోరేషన్ చైర్మన్ లు, లోకల్ బాడీ మెంబర్లు, తదితర ప్రజాప్రతినిధులకు కుడా అనుమతి లేదన్నారు.భద్రతా చర్యల్లో భాగంగా జూన్ 1వ తేదీ నుండి 6వ తేదీ వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి, 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ప్రత్యేక నిఘాతో పాటు భద్రతా చర్యల్లో భాగంగా పోలీసు ఆంక్షలను కఠినతరం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో పాటు.. సంబందిత ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

జిల్లాలో అక్రమ ఇసుక రవాణాను పూర్తిగా అరికట్టాలి

సుప్రీంకోర్టు ఆదేశాలను పక్కాగా అమలు చేయాలి

నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తరలిస్తే చర్యలు

జిల్లా కలెక్టర్ యం. అభిషిక్త్ కిషోర్ హెచ్చరిక

విశాలాంధ్ర-రాయచోటి : జిల్లాలో అక్రమ ఇసుక రవాణాను .పూర్తిగా అరికట్టాలి. ఎక్కడైనా నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ యం. అభిషిక్త్ కిషోర్ జిల్లాస్థాయి ఇసుక కమిటీ సభ్యులను ఆదేశించారు. బుధవారం రాయచోటి కలెక్టరేట్లోని తన చాంబర్లో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... గౌరవ సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల మేరకు జిల్లాలో ఉన్న అన్ని ఇసుక రీచ్ లను తనిఖీ చేసి ఎక్కడైనా అక్రమంగా ఇసుక తరలిస్తున్న లేదా ఎక్కడైనా రీచ్ లలో మిషన్లు పెట్టి అక్రమంగా ఇసుక రవాణా చేస్తుంటే అట్టి వివరాలపై జిల్లా కలెక్టర్లకు ఈనెల 21 లోపు నివేదిక సమర్పించాలని మైనింగ్ శాఖ స్పెషల్ సెక్రటరీ ఆదేశాలను జారీ చేసి ఉన్నారు. ఈ మేరకు జిల్లాలో అనుమతులు ఉన్న ఇసుక రీచ్ లు మరియు అనుమతుల కాల పరిమితి తీరిపోయిన ఇసుక రీచులను కూడా సభ్యులందరూ తనిఖీ చేసి రిపోర్టు సమర్పించడం జరిగిందన్నారు. జిల్లాలో అక్రమ ఇసుక రవాణాలను అరికట్టడానికి పటిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా స్థాయి కమిటీ సభ్యులు మార్గదర్శకాలు మేరకు తరచు ఇసుక రీచ్ లను సందర్శించాలన్నారు. అలాగే మండల స్థాయిలో కూడా తాసిల్దార్లు, ఆర్డీవోలు కూడా సిబ్బందిని నియమించి ఇసుక రీచ్ లో 24/7 ప్రకారం పర్యవేక్షణ చేయాలన్నారు. కమిటీలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంగా తనిఖీలు చేసి అక్రమ ఇసుక రవాణాన్ని అరికట్టేందుకు బాధ్యతాయుతంగా కృషి చేయాలని సూచించారు. అనంతరం వివిధ అంశాలలో తగు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో జిల్లా మైనింగ్ అధికారి డి రవి ప్రసాద్, పోలీసు, రెవెన్యూ, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బోర్డ్, ట్రాన్స్పోర్ట్, పంచాయతీ, ఆర్డబ్ల్యూఎస్,ఇరిగేషన్, గ్రౌండ్ వాటర్ తదితర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు

జిల్లాలో పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

మే 24 నుంచి జూన్ 3వ వతేదీ వరకు సప్లిమెంటరీ పరీక్షలు

పరీక్ష కేంద్రాలలో ముందస్తుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

జిల్లాలో 23 కేంద్రాలలో 5338 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు

డిఆర్ఓ సత్యనారాయణ రావు

విశాలాంధ్ర- రాయచోటి : జిల్లాలో ఈ నెల 24 నుంచి జూన్ 3వ తేదీ వరకు ప్రశాంత వాతావరణంలో పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహించాలని డిఆర్ఓ సత్యనారాయణ రావు విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ మరియు పరీక్షా కేంద్రాలలో చేయవలసిన ముందస్తు ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ యం. అభిషిక్త్ కిషోర్ ఆదేశాల మేరకు బుధవారం కలెక్టరేట్లోని తన చాంబర్లో వివిధ శాఖల అధికారులతో డిఆర్ఓ సత్యనారాయణ రావు సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ... అన్నమయ్య జిల్లాలో 23 పరీక్ష కేంద్రాల్లో మొత్తం 5338 మంది విద్యార్థులు పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలు రాయడం జరుగుతుందన్నారు. ఉదయం 9:30 నుంచి 12:45 గంటల వరకు పరీక్ష నిర్వహించాలన్నారు. 9 గంటల 30 నిమిషాల తర్వాత వచ్చిన విద్యార్థినీ విద్యార్థులను పరీక్షా కేంద్రాలకు అనుమతించబడరని, కావున పరీక్షకు హాజరవు విద్యార్థిని విద్యార్థులు నిర్ణీత సమయంలో గా పరీక్షా కేంద్రానికి చేరుకోవాల్సిందిగా సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పరీక్షా కేంద్రాలలో ముందస్తుగా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. పదవ తరగతి ప్రశ్నాపత్రాలను భద్రపరిచిన స్టోరేజ్ పాయింట్ల వద్ద కట్టుదిట్టమైన భద్రత కల్పించాలని సూచించారు. అలాగే పరీక్షలు జరిగే రోజు పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాలలో జిరాక్స్ సెంటర్లు మూసి వేయాలని, 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. పరీక్షా కేంద్రానికి ఎటువంటి సందర్భంలో కూడా డిజిటల్ ఇన్స్ట్రుమెంట్స్ (%వశ్రీవష్ట్తీశీఅఱష ఎవజఱఎెవం%) లేదా మొబైల్ ఫోన్స్ అనుమతించబడవు. కావున విద్యార్థిని విద్యార్థులు పరీక్షా కేంద్రానికి ఎటువంటి సందర్భంలో మొబైల్ ఫోన్స్ తీసుకొని రాకూడదని పేర్కొన్నారు. విద్యార్థులు ఎటువంటి స్లిప్పులు గాని,ఏ ఇతర వస్తువులు గాని తీసుకొని రాకూడదని, కాపీయింగ్ పూర్తిగా అరికట్టాలన్నారు. పరీక్షా కేంద్రంలో ఎవరైనా విద్యార్థిని విద్యార్థులు అస్వస్థతకు గురైన యెడల ప్రాథమిక చికిత్స అందించేలా కేంద్రంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధంగా ఉంచుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని కోరారు. అలాగే పదవ తరగతి పరీక్షలను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అధికారులతో పేర్కొన్నారు. ఈ సమావేశంలో డీఈవో, పోలీస్, రెవెన్యూ, ఆర్టీసీ, మెడికల్, ఆర్టీసీ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం - సిఐ చిరంజీవి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ :మండల పరిధిలోని అన్ని పార్టీల సర్పంచులు, జడ్పీటీసీ లు, ఎంపిటీసిలు, అధ్యక్షులు, కార్యదర్శులు ముఖ్య నాయకులతో పోరు మామిళ్ల సిఐ చిరంజీవి, ఎస్ఐ మల్లికార్జున్ రెడ్డి మంగళవారం పోలీస్ స్టేషన్ ఆవరణలో శాంతి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ చిరంజీవి మాట్లాడుతూ... జూన్ 4న ఎన్నికల ఫలితాలు వెలువడనున్న సందర్భంగా ప్రజలు గుమికూడదం, అల్లర్లు సృష్టించి గ్రామాల్లో శాంతి భద్రతలకు విఘాతం కల్గించడం లాంటివి చేస్తే ఉపేక్షించేది లేదని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గెలుపు అనంతరం బాణాసంచా కాల్చడం, ర్యాలీలు నిర్వహించడం చేయకూడదన్నారు. గెలుపు శుభాకాంక్షలు ఫోన్లోలోనే చెప్పుకోవాలని సూచించారు. నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

ఈనెల 26 నుండి గ్రామ దేవత తిరుణాల

విశాలాంధ్ర - సుండుపల్లె : మండలంలోని మాచిరెడ్డిగారి పల్లి గ్రామ పంచాయతీ మిట్టబిడికి సమీపంలో కుడికాలువ గట్టుమీద నిర్మించిన ఆలయంలో గ్రామ దేవతలు మారెమ్మ, కాళికాదేవిల తిరుణాల నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈనెల 26వ తేదీన ఉదయం 8 గంటలకు మహాగణపతి పూజ అమ్మవారి అభిషేకములు నిర్వహిం చడం జరుగుతుందన్నారు. 27వ తేదీన ఉదయం 9 గంటలకు కలసి స్థాపన నవగ్రహ పూజలు అమ్మవార్లకు అభిషేకం హోమం కార్యక్రమాలను నిర్వహించడం జరుగు తుందని హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేయడం జరుగుతుందన్నారు. అదే రోజు రాత్రి రంగురంగుల విద్యుత్ దీపాల అలంకరణలతో చాందిని బండ్లు దర్శనం ఇవ్వనున్నాయి.

గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్కు వీడ్కోలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు జిల్లా కాకుటూరులో విక్రమ సింహపురి యూనివర్సిటీ స్నాతకోత్సవంలో పాల్గొని విజయవాడ వెళుతున్న రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్కుజిల్లా కలెక్టర్ ఎం. హరినారాయణన్ , జిల్లా ఎస్పీ ఆరిఫ్ హఫీస్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సుందరవల్లి, రిజిస్ట్రార్ రామచంద్రా రెడ్డి వీడ్కోలు పలికారు. మంగళవారం రాత్రి నెల్లూరు విచ్చేసిన గవర్నర్ బుధవారం విక్రమ సింహపురి యూని వర్సిటీలో జరిగిన స్నాతకోత్సవ కార్యక్రమంలో పాల్గొని నెల్లూరు నుండి సంఘమిత్ర ట్రైన్ లో బయలుదేరి విజయవాడ వెళ్లారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సేదు మాధవన్ మున్సిపల్ కమిషనర్ వికాస్ మరమ్మత్, రెవెన్యూ డివిజనల్ అధికారి మ లోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస్, నుడా వైస్ చైర్మన్ టి. బాపిరెడ్డి, ఎక్సైజ్ శాఖ ఇ .ఎస్ కె.నాగమ ల్లేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చట్టం ముందు అందరూ సమానులే

ఎన్నికల నిబంధనను అతిక్రమిస్తే కఠిన చర్యలు

రాయచోటి డిఎస్పి రామచంద్రరావు హెచ్చరిక

విశాలాంధ్ర-గాలివీడు : చట్టానికి అందరూ సమానులేనని ధనిక పేద అనే తారతమ్యం ఉండదని దానికి అందరూ లోబడే నడుచు కోవాలని రాయచోటి డిఎస్పి రామచంద్రరావు పేర్కొన్నారు. ఆయన బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 13వ తేదీన జరిగిన సాధన ఎన్నికలలో అందరి సహకారంతో మండలంలో సాధారణ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకున్నారని అలాగే జూన్ 4వ తేదీ కౌంటింగ్ రోజు వరకు కూడా అందరూ సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉన్నదని గ్రామాలలో పార్టీ నాయకులు ప్రజలను రెచ్చగొట్టే వ్యవహారాలు చేయరాదని హెచ్చరించారు. కక్షలకు కార్పన్యాలకు వెళితే మీ జీవితాలు ప్రమాదంలో పడతాయని తెలిపారు.ఎవరు కూడ ప్రజలను రెచ్చగొట్టె వాఖ్యలు చేయకూడదని తెలిపారు.ఎన్నికల నిబంధనలను అతిక్రమించి గలాటాలకు వెళితే అలాంటి వారిపై కఠినమైన నిబంధనలను అమలు చేయవలసిన పరిస్థితులు వస్తున్నాయని తెలిపారు.ఇంటి పెద్దలు చేసే తప్పిదాలకు చదువుకుంటున్న వారి పిల్లలు భవిష్యత్తు కూడా నాశనం అవుతుందని హెచ్చరించారు. జూన్ 4 జరిగే కౌంటింగ్ రోజు ఎవరూ కూడా కౌంటింగ్ కేంద్రాలకు రావద్దని అక్కడ 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు. అన్ని పార్టీల నాయకులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలని ఎవరు గెలిచిన అందరూ కలిసికట్టుగా మీ గ్రామాలను అభివృద్ధి చేసుకోవడానికి సహకరించుకోవాలి అని సూచించారు .ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి సిఐ జీవన గంగాధర బాబు, ఎస్సై వెంకటప్రసాద్, ఏఎస్ఐ అంజిరెడ్డి,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

కర్నూలు రేంజ్ డిఐజి సిహెచ్. విజయ రావు ఆదేశం

విశాలాంధ్ర-కడప : కర్నూలు రేంజ్ డిఐజి సిహెచ్. విజయ రావు ఐపియస్ కర్నూలు రేంజ్ పరిధిలోని కర్నూలు, కడప, నంద్యాల, అన్నమయ్య జిల్లాల ఎస్పీలతో ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద తీసుకోవలసిన పకడ్బందీ ఏర్పాట్ల పై బుధవారం విడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. జూన్ 4 వ తేదీన జరిగే ఓట్ల లెక్కింపు పై తీసుకోవలసిన జాగ్రత్తలు, పలు సూచనలు, సలహాలు తెలియజేశారు. సమస్యాత్మక ప్రాంతాలపై నిఘా ఉంచాలి. పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలి. కమాండ్ కంట్రోల్ నుండి పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలి. కౌంటింగ్ కేంద్రాల వద్ద నిర్దీత దూరంలో అందరూ విధంగా చూడాలి. కౌంటింగ్ కేంద్రం వద్ద కేవలం ఏజెంట్లు, అభ్యర్థులు మాత్రమే ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి. పెట్రోల్ బంకులకు నోటీసులు జారీ చేసి, పెట్రోల్ ను బాటిల్స్, క్యాన్ లలలో అమ్మకుండా చర్యలు తీసుకోవాలి. అక్రమ బాణ సంచా నిల్వలు కూడా లేకుండా గట్టి చర్యలు తీసుకోవాలి. దాడులు, తనిఖీలు చేపట్టాలి. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ గారు అందుబాటులో ఉండే విధంగా చూడాలి. మే 30 వ తేది నుండే ప్రతి జిల్లాల సరిహద్దు ప్రవేశం, నిష్క్రమణల దగ్గర చెక్ పోస్టులు ఏర్పాటు చేసుకోవాలి. డిఎస్పీలు పోలీసుల అధికారులకు, ఆయా క్రిందిస్థాయి సిబ్బందికి బందోబస్తు ప్రణాళిక పై చర్యలు తీసుకొని బ్రీఫింగ్ చేయాలి. ప్రతి నియోజక వర్గానికి ఎస్పై అధికారిని అబ్జర్వేషన్ అధికారిని కేటాయించాలి. ట్రబుల్ మాంగర్స్ ను బైండోవర్ చేయాలి. ఈ కార్యక్రమంలో కడప జిల్లా అదనపు ఎస్పీ సుధాకర్, అన్నమయ్య జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు, కర్నూలు జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్,, నంద్యాల జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి, డిఎస్పీలు ఉన్నారు.

మురికికూపంగా మారిన డ్రైనేజీ కాల్వలు..!

కోట్లాది రూపాయలు ఖర్చు చేసిన ప్రయోజనం ఎక్కడ?

యదావిధిగా చెత్తచెదారం..కంపుకొడుతున్న వైనం

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయం ఉత్తరం వైపు ఉన్న మురికి కాలువను ఇటీవల మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి చొరవతో కోటి 28లక్షల రూపాయలతో కాలువ అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది. ప్రయోజనం లేకపోవడం చెత్తచెదారాన్ని చిల్లర దుకాణాలు వారు, కూల్ డ్రింక్స్ యాజమాన్యాలు, హోటల్ యాజమాన్యాలు, కూరగాయల దుకాణాలు, టీ కొట్టు వారు చెత్తాచెదారాన్ని కాలువలో వేయడంతో కాలువ యధావిధంగా అక్కడనే నీళ్లు నిలబడడం జరుగుతుంది. దుర్వాసనతో భక్తులు గలీజ్ మారిన అధికారులు మాత్రం పట్టి పట్టనట్లు వ్యవహరించడం సీజన్లో దోమల వల్ల చుట్టుప్రక్కల నివసిస్తున్న అపరశుభ్రంగా ఉండటంతో యాత్రికులకు కొంత ఇబ్బందిగా మారుతుంది. టీ కప్పుల నుండి డిస్పోస్ గ్లాసులు చెత్తాచెదారాన్ని పానిపూరి బండి వారు చెత్త అంత వేసి కుళ్లిపోయినట్టు కూరగాయలు, ఆకుకూరలు ఎక్కువగా ఉండటంతో పందులు అక్కడ ఉండటంతో యదావిధిగా దుర్వాసన వెదజల్లుతుంది. ఇప్పటికైన అధికారులు, ప్రజాప్రతినిధులు కోట్లాది రూపాయలు ఖర్చు చేసిన కాలువ అభివృద్ధిపై దృష్టి పెట్టి కాలువ అభివృద్ధికి సహకరించే విధంగా అధికారులు దృష్టి పెట్టాలని యాత్రికులు, ప్రజలు కోరుతున్నారు.

పాలిటెక్నిక్ విద్యార్థిని విద్యార్థులకు కౌన్సిలింగ్ ప్రక్రియపై అవగాహన

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి కాన్సెప్ట్ స్కూల్ నందు గురువారం ఉదయం 9: 30 నిమిషాలకు పాలిసెట్ కౌన్సిలింగ్ ప్రక్రియపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని శ్రీ సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాలీసెట్ కౌన్సిలింగ్‌కు హాజరగు విద్యార్థిని విద్యార్థులకు అవసరమగు సర్టిఫికెట్లు, రిజిస్ట్రేషన్, పాలిటెక్నిక్ కోర్సులోని బ్రాంచ్‌లు, వాటి ప్రాముఖ్యత, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, విభాగాలు మరియు కళాశాలల ఎంపిక వంటి అంశాలపై క్షుణ్ణంగా అవగాహన కల్పించబడునని తెలియజేశారు. కావున రాయచోటి పట్టణ, పరిసర ప్రాంత విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9100040193/184 నెంబర్లను సంప్రదించాలన్నారు.

ఆ బీఈడీ కళాశాలకు వైవియూ గుర్తింపు లేదు

విశాలాంధ్ర-కడప వైవీయూ : వైయస్సార్ జిల్లా పరిధిలోని ప్రొద్దుటూరు శ్రీ కృష్ణ గీతాశ్రమంలో ఉన్న శ్రీ మలయాళ స్వామి కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ (బిఈడి) కు 2023- 24 విద్యా సంవత్సరానికి సంబంధించి నేటి వరకు యోగి వేమన విశ్వవిద్యాలయం నుంచి ఎలాంటి గుర్తింపు (అఫిలియేషన్) లేదని విశ్వవిద్యాలయ కాలేజీ డెవలప్మెంట్ కౌన్సిల్ డీన్ ఆచార్య కె. రఘుబాబు ఒక ప్రకటన బుధవారం విడుదల చేశారు. సదరు కళాశాలలో బీఈడీ ప్రవేశాలు పొందే విద్యార్థులకు విశ్వవిద్యాలయం ఎలాంటి బాధ్యత వహించదని స్పష్టం చేశారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. భవిష్యత్తులో న్యాయస్థానాల మార్గదర్శకం మేరకు విశ్వవిద్యాలయ నిర్ణయాన్ని తెలియజేస్తామన్నారు.

రామాపురం వైభవంగా రెండవ రోజు బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర - కమలాపురం : మండల పరిధిలోని రామాపురం పుణ్యక్షేత్రంలో ముగ్గురు దేవతామూర్తుల బ్రహ్మోత్సవాలు బుధవారం ఆలయ అర్చకులు ముఖ్య సేవకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ ప్రపంచంలో ఎక్కడా లేని రూపాలతో వెలిసి ఉన్న మహాలక్ష్మి సమేత మోక్షనారా యణ స్వామి వల్లి దేవసేన సమేత షణ్ముఖ సుబ్రమణ్య స్వామి శ్రీ సంజీవిని మౌలిక వీరాంజనేయ స్వామివార్లకు బ్రహ్మోత్సవాలు రెండవ రోజు వైభవంగా నిర్వహించడం జరిగింది. స్వామివార్లకు ఉదయం నుంచి కార్యక్రమాలు వివరాలు అరుణ పారాయణం, మండప అర్చనలు,సూర్య నమస్కారాలు ,శ్రీ చండీ పారాయణం అమావాస్య పూర్వక రుద్రాభిషేకం నవగ్రహ నక్షత్ర పరిహార దేవత హెూమాలు, వేద స్వస్తి, ఏకాంత సేవ తదితర కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. సాయంత్రం మోక్ష నారాయణస్వామి శేష వాహనంపై ఊరేగించారు శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి అశ్వ వాహనంపై ఊరేగించారు. మేళతాళాతో భాజ బజంత్రీలతో వైభవంగా కార్యక్రమం లో నిర్వహించారు. ఇంతకుముందే వేద పండితులు తెల్లవారుజామున దేవతామూర్తులకు ప్రత్యేక అభిషేకాలు హెూమాలు అలంకరణ కార్యక్రమాలు నిర్వహించారు.

ప్రకృతిమాత ముద్దుల కూన - దేవరకోన

నేడు పౌర్ణమి వేడుకలు

విశాలాంధ్ర-లింగాల: లింగాల మండలం వెలిదండ్ల పంచాయతీ పరిధిలో వెలసిన దేవరకోనను ప్రకృతి ముద్దులకూనగా పిలుస్తారు. అటవీక్షేత్రాన వెలిసిన ఆలయం ప్రకృతి శోయగాల నడుమ అలరారుతోంది. ఇక్కడ చాతుర్మాస దీక్షలు కూడా ప్రారంభిస్తారు. అలాగే వివాహాది శుభ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తారు. ప్రకృతి రమణీయతను కలబోసుకున్న దేవరకోనను ఒక్కసారి చూస్తే మళ్లీ మళ్లీ చూడాలనిపించే కోరిక భక్తులలో కలుగుతుంది. ప్రాచీన కాలయంలో ఈ ఆలయాన్ని నిర్మించినట్లు శాసనాల ద్వారా తెలుస్తోంది. ఇక్కడ వరదరాజుస్వామి కొలువుదీరి ఉన్నారు. ఇలవేల్పుల భక్తులు ఇక్కడికి వచ్చి మొక్కులు తీర్చుకుంటారు. ఎంతో ప్రాచుర్యం పొందిన ఈ ఆలయంలో గురువారం మొలకల పౌర్ణమి వేడుకలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పూర్వపు ఇక్కడ వెలసిన కోనేరులో ఒక ఏనుగు తాగునీటి కోసం వస్తుంది. అందులోని దాగిన మొసలి అదునుచూసి ఏనుగుకాళ్లు పడుతుంది.తనను రక్షించమమని ఏనుగు వరదరాజస్వామివారిని వేడుకుంటుంది. అప్పుడు వరదరాజస్వామి సుదర్శన చక్రంతో మొసలిని సంహరించి ఏనుగును కాపాడాతారని చరిత్ర వాడుకలో ఉంది. ఎంతో విశిష్టత కలిగిన ఈ ఆలయంలో గురువారమ మొలకల పౌర్ణమిని పురస్కరించుకుని శ్రీదేవి, భూదేవి సమేత వరదరాజస్వామి వారి వివాహం జరిపించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిట్లు నిర్వాహకులు తెలిపారు. కల్యాణం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామని వారు వెల్లడించారు. అలాగే సాయంత్రం భక్తుల కోసం కోలాటం కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు. భక్తులు విశేష సంఖ్యలో తరలివచ్చి స్వామి వారి కల్యాణాన్ని తిలకించి తీర్థప్రసాదాలను స్వీకరించాలని వారు కోరారు.

మాక్ డ్రిల్‌ను సక్సెస్ చేసిన పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: జూన్ 4 న జరిగే సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ముందు జాగ్రత్త చర్యగా అన్నమయ్య జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు ఆదేశాల మేరకు బుధవారం సాయంత్రం రాజంపేట డిఎస్పి విఎన్ కె చైతన్య ఆధ్వర్యంలో కోడూరు టౌన్ టోల్ గేట్ వద్ద పోలీసులు,సాయుధ బలగాలు చేపట్టిన మాక్ డ్రిల్ సక్సెస్ చేశారు.భారీ సంఖ్యలో పోలీసులు సాయుద బలగాలు టోల్ గేట్ వద్ద మోహరించి జాతీయ రహదారిపై పోలీసులు డౌన్ డౌన్ అంటున్న ఆందోళన కారులు కనిపించగా వారిని వెంబడించి అదుపులోకి తీసుకొని బలవంతంగా వాహనంలోకి ఎక్కించి స్టేషన్ కు తరలించారు. ఆందోళన కారులు పోలీసుల పైకి, కేంద్ర సాయుధ బలగాల పైకి నాటు బాంబులు విసరడంతో స్టోన్ గార్డ్ అడ్డం పెట్టుకొని అడ్డుకున్నారు.ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడడంతో ఫైర్ ఆఫీసర్ కె విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఫైర్ ఇంజన్ ద్వారా స్పీడుగా వాటర్ తో ఆందోళనకారులను చెదరగొట్టారు.గాలిలోకి కాల్పులు జరిపి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. మాక్ డ్రిల్ పై స్థానికులలో పూర్తి స్థాయిలో చైతన్యం తీసుకువచ్చారు.టోల్ గేట్ ఏరియా జనంతో నిండిపోయింది.అర్బన్ సిఐ టి బాబు, రూరల్ సిఐ సురేంద్రనాద్ రెడ్డి, ఎస్ఐ హసావత్ డాక్టర్ నాయక్, హెడ్ కానిస్టేబుల్స్ కాటమయ్య, పుష్పరాజ్, మహేష్,అనిల్ కుమార్, బాబురెడ్డి, అనిల్,సుమన్, బాలాజీ,గిరి,కేంద్ర సాయుధ బలగాలు, ఫైర్ సిబ్బంది పి.వెంకటసుబ్బయ్య, వి శేషయ్య (ఎల్ఎఫ్),బి నవీన్ కుమార్,డి ప్రదీప్ కుమార్(డిఒ), వెంకటేష్ రాజు,వి సురేష్, నాయక్ తదితరులు మాక్ డ్రిల్ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఆసక్తికరంగా తిలకించారు.

నేటి నుంచి మాచుపల్లి శ్రీ రేణుక ఎల్లమాంబ తిరుణాల

విశాలాంధ్ర-సిద్దవటం : సిద్దవటం మండలంలోని మాచుపల్లి గ్రామంలో వెలసిన జగజ్జనని శ్రీ రేణుకా యాళ్లమాంబ తిరుణాల గురువారం ఉదయం ద్వాజరోహణ, అంకురార్పణతో ప్రారంభమవుతుందని మాచుపల్లి గ్రామ పెద్దలు తెలిపారు. 24న శుక్రవారం సాయంత్రం 6 గంటలకు అమ్మవారి ఊరేగింపు జరుగుతుందన్నారు. రాత్రి 12 గంటలకు బ్రహ్మాండంగా రాక్షస వాహనంపై అమ్మవారి ఊరేగింపు జరుగును. 25న శనివారం మధ్యాహ్నం 3 గంటలకు అమ్మవారి కళ్యాణం నిర్వహిస్తామన్నారు. అనంతరం సాయంత్రం 6 గంటలకు సింహ వాహనంపై అమ్మవారి ఊరేగింపు, రాత్రి ఏనుగు వాహనంపై వైభవం అమ్మవారి ఊరేగింపు నిర్వహిస్తామన్నారు. తెల్లవారుజామున 3 గంటల నుండి 6గంటల వరకు అమ్మవారి కథ చెప్పబడును. 26న ఆదివారం ఉదయం అమ్మవారికి భోణాలు, మొక్కుబడులు చెల్లించడం జరుగుతుంది. 27న సోమవారం ఉదయం 8గంటల నుండి 1గంట వరకు బ్రహ్మాండంగా అమ్మవారి ఊరేగింపు, వసంతోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. రాత్రి 8గంటలకు గుర్రపు వాహనంపై వైభవం అమ్మవారి ఊరేగింపు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. తిరుణాలకు వచ్చే భక్తులకు 24, 25, 26 ,27 వ తేదీలల్లో శ్రీ రేణుక ఎల్లమాంబ దేవాలయ సమీపమందు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.

జూన్ 9న విద్యార్థులకు పురస్కారాలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: జూన్ 9వ తేదిన ప్రతిభగల తొగటవీర క్షత్రియ విద్యార్థిని, విద్యార్థులు ప్రొద్దుటూరు తొగటవీర క్షత్రియ ఉద్యోగులు మరియు వృత్తి నిపుణుల సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో 2023-24 సంవత్సరానికి సంబంధించి 10వ తరగతి పరీక్షలలో ప్రతిభ కనబరిచిన గవర్నమెంట్ జడ్పీహైస్కూల్, మున్సిపల్ స్కూల్‌లలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందిస్తున్నట్లు సంఘం అధ్యక్షులు ఈడెం లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూన్ 9న ఉదయం 9గంటలకు తమ కార్యాలయంలో ప్రతిభా పురస్కారాలు అందజేస్తున్నట్లు కావున 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు వసంతపేటలోని తమ సంఘం కార్యాలయంలో ధరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ సెక్రటరీ పల్లా శివనాగయ్య, వైస్‌చైర్మెన్ బొలిశెట్టి శ్రీను, ఎగ్జిక్యూటివ్ కమిటి మెంబర్లు హరి, గోవిందు, రామమునయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు..విజ్ఞాన బాండాగారాలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : వేసవి సెలవుల్లో విద్యార్థుల్లో ఆసక్తిని పెంపొందించాలనే ఉద్దేశ్యంతో విజ్ఞాన శిబిరాలను నిర్వహిస్తున్నారు. స్థానిక శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు రోజు పుస్తక పఠనం, కథలు వినడం, చెప్పడం, స్పోకెన్ ఇంగ్లీష్, చిత్ర లేఖనం, అల్లికలు, సంగీతం, నృత్యం, చెస్ తదితర అంశాల్లో శిక్షణ ఇస్తున్నారు. విద్యార్థుల్లో నైపుణ్యాన్ని సృజనాత్మకతను పెంపొందించేందుకు ఇవి ఎంతగానో దోహద పడుతున్నాయని విద్యావేత్తలు పేర్కొంటున్నారు. పిల్లలు సైతం ఉత్సాహంగా పాల్గొంటున్నారు. బుధవారం విశ్రాంత ఉపాధ్యాయులు జగన్నాథ్‌రెడ్డి విద్యార్థినీ విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ చెప్పడం జరిగింది. అలాగే విద్యార్థులు డ్యాన్స్ చేయడం జరిగింది. కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వాహకురాలు ఉమాదేవి కూడా పాల్గొన్నారు.

25న గోవాలో జరిగే జాతీయ స్థాయిలో జంప్ రోప్‌కు బ్ర.మఠం విద్యార్థి

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని సోమిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన పెద్దిరెడ్డి చంద్ర ఓబుల్‌రెడ్డి, హర్షప్రీతం రెడ్డిని జూన్ నెల 25న జరిగే జాతీయ స్థాయి జంప్ రోప్ క్రీడలో మండలానికి చెందిన విద్యార్థిని ఎంపిక చేసి ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందని కోచ్ మాష్టర్ రమణ వారం రోజులు పాటు ట్రైనింగ్ ఇచ్చి అబ్బాయిని గోవాలో జరిగే క్రీడారంగంలో విజయాన్ని సాధించాలని విద్యార్థి తల్లిదండ్రులు వారి బంధువులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న బ్రహ్మంగారి ఆశీస్సులతో విజయకేతనం ఎగరవేయాలని ఎదురుచూస్తున్నట్లు తెలిపారు.ఈ అబ్బాయి ఎంపిక కావడం ఎంతో గర్వకారణంగా ఉందని పలువురు విద్యార్థిని, విద్యార్థులు హర్షించారు.

ఓంకారేశ్వరున్ని దర్శించుకున్న రాచమల్లు కుటుంబసభ్యులు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు:మధ్యప్రదేశ్ రాష్ట్రంలో వెలసిన ప్రముఖ ద్వాదశ జ్యోతిర్లిం గాలలో ఒకటైన నర్మదా నది తీరాన వెలసిన ఓంకారేశ్వరున్ని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు ప్రసాద్ రెడ్డి, సతీమణి రాచమల్లు రమాదేవి, కుమార్తె రాచమల్లు కావ్యలు బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు ఆలయంలో పూజలు నిర్వహిం చారు. అదేవిధంగా ఇండోర్‌లోని కర్జాన గణేష్ మందిర్‌లో స్వామి వారికి ప్రత్యేక పూజ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు.

అంతరించిపోతున్న చిరుధాన్యాల పంటలు

విశాలాంధ్ర - సుండుపల్లె : కాలగమనంలో అంతరిస్తున్న చిరుధాన్యాల పంటలు అంతరిస్తున్నాయి. వీటిని తృణ దాన్యాలు, ఆహార ధాన్యాలు అని కూడా పిలుస్తారు. రబీ సీజన్లో జొన్న, రాగి, కొర్ర, సజ్జ వంటి పంటలు సాగు చేయడం రైతులకు పరిపాటి ఈ దఫా రబీ సీజన్ వచ్చిన చిరుధాన్యాల పంటలు కనిపించలేదు. వీటిని సాగుకు రైతులు మక్కువ చూపలేదు. సాగుచేయమని అధికారులు ప్రోత్సహించలేదు. నియోజకవర్గం లో కొంతమేర సాగు వేసే చిరుధాన్యాల వంటలు నేడు కనీసం పదిశాతం కూడా లేదు దీనికి కారణం వర్షాలు లేకపోవడం ఒకటైతే అధికారులు లోపం మరొకటి.ఒకప్పుడు వీటిని పండించిన రైతు అపురూపంగా చూసుకునేవారు. అలాగే పదికాలాల పాటు పదిలంగా ఉండేందుకు ఇంటి ముంగిట సమీపంలో పాతరలు, కందనాలు ఏర్పాటు చేసుకుని వాటిని నిల్వ చేసుకునే వారు. అటువంటి కల్లాలు ఎక్కడా కనిపించలేదు. అదే విధంగా ఏ కల్లం చూసినా చిరుధాన్యాలు రాసులు రాసులుగా కనిపించేవి. అంతేకాదు చిరుధాన్యాల వల్ల వివిధ రకాల పక్షులకు ఆహారంగా ఉండేవి. వాటి జీవనం కోసం రైతులు కూడా ఇళ్ల ముంగిట రంకులను వేలాడదీసేవారు కూడా. పంట నూర్పిడి వల్ల కల్లాలలో మిగిలిపోయిన రాన్యాలు కూడా పక్షులకు ఆహారంగా ఉపయోగపడేవి. ఇలాంటి కనుమరుగైన నేపథ్యంలో పక్షిజాతి కూడా చాలా వరకు అంతరించింది. ఉన్న పక్షులు వాటి జీవనం కోసం అడవుల్లో తలదా చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. వీటి వల్ల కరువు సంబవించిన సమయంలో ఆహార సమస్య ఎదురయ్యేదికాదని పెద్దలు చెబుతున్నారు. జొన్న, రాగి, కొర్ర సంగటి తినడం శరీరం కూడా ధృడంగా ఉండేది. వ్యవసాయరంగంలో బలమైన పనులు కూడా అవలీలగా చేసేవారు. శరీర ధృఢత్వం అనేది స్పష్టసుపుతోంది. కానీ నేడు 90 శాతం మంది బియ్యం పైనే ఆధారపడ్డారు. పైగా చిరుధాన్యాల వంటకాలు తినడం వల్ల బిపి, షుగర్ తదితర దీర్ఘకాలిక వ్యాధులు కూడా నయముపుతాయి. ప్రస్తుత కాలంలో బిపి, షుగర్ వ్యాధి గ్రస్తులు తిరుధాన్యాలపైనే ఆధారపడ్డారు. సగటు మనిషికి చివ్య ఔషధంగా ఉపయోగపడే చిరుధాన్యాలు కట్టైనులే కనుమరుగుకావడం దురదృష్టకరం. ఇప్పుడు వీటి ధరలు కూడా ఆశాజనకంగా ఉన్నాయి. కావున ఆహార ధాన్యాల పంటలు సాగు చేయాలన్న ఆలోచన రైతులకు రావాలి. అలాగే వీటిని సాగుచేయమని అధికారులు కూడా ప్రోత్సహించాలి. ఇంతరించిపోయి ఆహారధాన్యాల పంటలు కళ్లముందు పునదర్శం కావాలని ఆశిద్దాం.

స్త్రీల గొప్పతనం చాటి చెప్పిన ఏకైక వ్యక్తి రామ్మోహన్ రాయ్

విశాలాంధ్ర- సిద్ధవటం : సతి సహగమనం వితంతు పునర్వివాహం, మహిళల ఆస్తి హక్కు వంటి విషయాలలో అభ్యుదయ సంస్కరణలకు దారి చూపిన మహనీయుడు రామ్మోహన్ రాయ్ అని రాజంపేట నియోజకవర్గం అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి కోటపాటి సుబ్బమ్మ తన నివాసంలో తెలియజేశారు మహిళల పౌరుల హక్కుల కొరకు, ఆయన త్యాగం మరువలేనిది అని మహనీయుడు రామ్మోహన్ రాయ్ జయంతి సందర్భంగా ప్రతి మహిళ ఘనంగా జయంతి వేడుకలు జరుపుకోవాలని అన్నారు. మహిళలు లేనిదే సృష్టి లేదని అలాంటి మహిళలకు ప్రతి ఒక్కరూ చట్టసభల్లో ఉన్నతమైన స్థానం ఇచ్చేదానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆమె అన్నారు. మహిళలను గౌరవించకుండా కించపరిచిన వారిపై కఠినమైన శిక్షలు వేయాలని ఆమె అన్నారు.

ఘనంగా రాజారామ్మోహన్ రాయ్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: సంఘసంస్కర్త రాజారామ్మోహన్ రాయ్ జయంతి వేడుకలను వసంతపేట మున్సిపల్ హైస్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ రచయిత జింకా సుబ్రమణ్యం ముఖ్య అతిథిగా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పౌర గ్రంథాలయ శాఖ ఆదేశాల మేరకు పట్టణంలోని బాలబాలికల గ్రంథాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మర్ క్యాంప్‌లో 29మంది విద్యార్థులు హాజరైనట్లు గ్రంథాలయ రికార్డ్ అసిస్టెంట్ ఇబ్రహీం సాహెబ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజారామ్మోహన్ రాయ్ బాల్యవివాహాలను, సతీసహగమనాన్ని వ్యతిరేకించి రూపు మాపిన గొప్ప వ్యక్తి అని కొనిఆడారు. ఆయన మానవజాతికి అవసరమైన అన్ని రంగాలలోనూ పరిశీలన జరిపి వివిధ వినూత్న సంస్కార భావాలను అందించిన మేధావి అన్నారు. విశ్రాంత వైమానిక దళ ఏఈ వెంకటకొండయ్య విద్యార్థులకు గ్రామర్‌ను బోధించారు. ఉపాధ్యాయురాలు నిర్మలజ్యోతి విద్యార్థులకు మహాభారతంలో చిన్న కథలను వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ సిబ్బంది చెంద్రాయుడు,సారమ్మలు పాల్గొన్నారు.

ఎన్నికల కౌంటింగ్ రోజున రౌడీ షీటర్లు పోలీస్ స్టేషన్లో లొంగిపోవాలి

ఎన్నికల స్పెషల్ నోడల్ ఆఫీసర్ డి.ఎస్.పి, రమాకాంత్

విశాలాంధ్ర- సిద్ధవటం : జూన్4 తేదీన ఎన్నికల ఫలితాలు లెక్కింపు సందర్భంగా మే 13న జరిగిన ఎలక్షన్ లో ఎన్నికల బూతుల వద్ద, గ్రామాల్లో, ఘర్షణలు తోపులాటలు చేసిన వారిని గుర్తించామని, వివిధ కేసుల్లో ఉన్నవారు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ఎన్నికల ఫలితాల రోజున సిద్ధవటం పోలీస్ స్టేషన్లో లొంగిపోవాలని ఎన్నికల స్పెషల్ నోడల్ ఆఫీసర్ (దిశ యాప్) డి.ఎస్.పి రమాకాంత్ రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ఫలితాలు రోజున, ఎటువంటి, అసాంఘిక కార్యక్రమాలు కానీ హింసాత్మక ఘటన కానీ పాల్పడినట్లయితే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు 144 సెక్షన్ అమలులో ఉన్నందువలన ఎవరు కూడా నలుగురు మించి గుమి కూడి ఉండరాదు అన్నారు ఎన్నికల కౌంటింగ్ రోజున స్వచ్ఛందంగా ప్రతి ఒక్కరూ రౌడీ షీటర్లు, ఎన్నికల వివిధ కేసుల్లో ఉన్నవారు స్థానిక పోలీస్ స్టేషన్లో లొంగిపోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక మండల ఎస్సై పెద్ద ఓబన్న పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మిట్స్‌లో హెచ్ఆర్ దినోత్సవం

విశాలాంధ్ర-మదనపల్లి: అంగళ్ళు సమీపం లోని మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ మిట్స్ కళాశాల లో అంతర్జాతీయ హెచ్ ఆర్ దినోత్సవంను ఘనంగా జరుపు కున్నారు.కళాశాలలోని ఎంబిఏ విద్యార్థులకు ఈ దినం యెక్క గొప్పదనం గురించి వివరించేందుకు ఈ కార్యక్రమానికి ఏర్పాటు చేసినట్లు కళాశాల ఎంబిఏ విభాగాధిపతి డాక్టర్ గీతాదేవి అన్నారు. ఈ కార్యక్రమం లో కళాశాల డీన్ డాక్టర్ శ్రీమంత బసు మాట్లాడుతూ ఈ సంవత్సరం థీమ్ షేపింగ్ ది ఫ్యూచర్ అని, ఇందులో సమగ్రమైన, అంగీకరించే మరియు స్థిరమైన పని చేయడం యొక్క భవిష్యత్తును నడిపించడంలో ప్రతి హెచ్ ఆర్ యొక్క కీలక పాత్ర గురించి మనం తెలుసుకోవాలని అన్నారు. ఒక సంస్థ లోని ఉద్యోగులు ఎదగడానికి మరియు వారు అభివృద్ధి చెందడానికి పని వాతావరణాన్ని సృష్టించే ప్రధాన వ్యక్తి ఒక హెచ్ఆర్ అని అన్నారు. హెచ్ ఆర్ నిపుణులు ఉద్యోగుల నియామకం నుండి ఆఫ్‌బోర్డింగ్ వరకు సున్నితమైన అనుభవాన్ని కలిగి ఉండేలా చేయడానికి వారు చేసే ప్రతి పని చాలా ముఖ్యమని ప్రతి విద్యార్థి వీటిని గ్రహించాలని ఆయన అన్నారు. ఏ వ్యాపారానైనా విజయవంతం చేయడానికి హెచ్ ఆర్ నిపుణులు తమ సంస్థాగత మరియు ఉద్యోగి అవసరాలు రెండింటినీ ఎలా బ్యాలెన్స్ చేస్తారో విద్యార్థులు తెలుసుకోవాలని అన్నారు. కావున హెచ్ఆర్ ప్రొఫెషనల్ పాత్ర సంస్థపై ఎక్కువ ప్రభావం చూపుతుంది కాబట్టి, ఈ అంతర్జాతీయ హెచ్ఆర్ డే అనేది హెచ్ఆర్ నిపుణులు ను ఒకచోట చేరి వారిలో కీలక మైన హెచ్ఆర్ ట్రెండ్‌ల గురించి తెలుపుటకు, ఒక సంస్థ విజయవంతం కావడానికి వ్యక్తిగతంగా సహాయపడిన వినూత్న విధానాల గురించి జ్ఞానాన్ని పెంపొందిచడానికి ఈ కార్యక్రమం ఒక మంచి అవకాశంగా ప్రతి ఒక్క విద్యార్థి భావించాలని ఆయన అన్నారు. ఈ కార్యకమం లో ఏం.బి.ఏ విభాగాధిపతి డాక్టర్ గీతాదేవి, ప్రొఫెసర్ డాక్టర్ డి. ప్రదీప్ కుమార్, విద్యార్థులు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

వాయల్పాడు లో ఉచిత బాడీ ఫ్రీజర్ బాక్స్ సేవలు

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లి ముఖ్య కేంద్రంగా ఫుడ్ బ్యాంక్ సేవలు, మహిళల కోసం ప్యాడ్ బ్యాంక్ సేవలు,క్యాన్సర్ బాధితుల కోసం హెయిర్ డోనేషన్ తో పాటు రక్తదాతలు కోసం గూగుల్ ప్లే స్టోర్ హెల్పింగ్ మైండ్స్ సొసైటీ యాప్ వంటి సేవలు అందిస్తున్న హెల్పింగ్ మైండ్స్ సేవా సంస్థ బుధవారం వాయల్పాడు లో ఉచిత బాడీ ఫ్రీజర్ బాక్స్ సేవలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ ఎవరైనా చనిపోతే మృతదేహం ఉండడానికి బాడీ ఫ్రీజర్ బాక్స్ సేవలు ఉచితంగా వాయల్పాడు లో అందుబాటులో ఉంటాయి అని,కుల,మతాలకు అతీతంగా ఉచితంగా సేవలు పొందాలని,తమ సంస్థ సేవలు మరింత విస్తృతం అయ్యేలా తమ సంస్థ కృషి చేస్తుందని పేర్కొన్నారు. వాయల్పాడు యువత మాట్లాడుతూ ఎవరైనా చనిపోతే మృతదేహం ఉంచాలంటే దాదాపు ఇరవై కిలోమీటర్లు ప్రయాణించే ఇబ్బంది గురించి హెల్పింగ్ మైండ్స్ దృష్టికి తీసుకెళ్లడం తో వాయల్పాడు లో హెల్పింగ్ మైండ్స్ ఆధ్వ ర్యంలో కుల,మతాలకు అతీతంగా ఉచితంగా బాడీ ఫ్రీజర్ బాక్స్ సేవలు అందు బాటులోకి వచ్చాయని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో షాహిద్,అషర్, ఇర్ఫాన్, సయ్యద్ బాషా,భరత్, ఆసిఫ్,మొఖద్దర్,ఆసిఫ్,అర్షద్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సుధీర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన హబీబ్

విశాలాంధ్ర-పీలేరు: పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి కి పీలేరు వైసిపి యువ నాయకులు అన్నమయ్య జిల్లా పంచాయతీల అభివృద్ధి సలహా మండలి సభ్యులు డాక్టర్ హబీబ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం తిరుపతిలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ని, పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హబీబ్ మాట్లాడుతూ పీలేరు కె.వి పల్లి మండలాల వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి ప్రజలకు అందుబాటులో ఉంటూ పెద్దిరెడ్డి కుటుంబంలో తనదైనశైలిలో రాజకీయ నైపుణ్యతను అందిపుచ్చుకుంటున్నారని అన్నారు. వీరికి ప్రత్యేక జన్మదిన శు భాకాంక్షలు తెలుపుతూ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి మరోమారు విజయం సిద్ధించి చరిత్ర తిరగ రాయనున్నట్లు తాను విశ్వసిస్తున్నట్లు తెలుపుతూ ముందస్తు విజయోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. వీరితోపాటు వార్డు సభ్యులు అబీద్, ఎయంసి డైరెక్టర్ మునీర్, ఎస్.సి నాయకులు జెట్టి మణి, మధు తదితరులు ఉన్నారు.

ఓట్ల లెక్కింపు ప్రక్రియకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి:కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటి: జూన్ 4న జరగబోయే ఓట్ల లెక్కింపు ప్రక్రియకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి ఎం. అభిషిక్త్ కిషోర్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం స్థానిక రాయచోటి లోని కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు రాయచోటి, రాజంపేట, మదనపల్లి ఆర్డీవోలు, వివిధ నోడల్ అధికారులతో జూన్ 4వ తారీఖున జరగబోయే ఓట్ల లెక్కింపు ప్రక్రియ పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ మాట్లాడుతూ... భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన నియమాల ప్రకారం ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరగాలని అధికారులను ఆదేశించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియకు పగడ్బందీగా ఏర్పాటు చేసుకోవాలని, కౌంటింగ్ హాల్స్ లో పనిచేయబోయే సూపర్వైజర్లు మరియు ఇతర సిబ్బందికి అవసరమైన శిక్షణ తరగతులను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపునకు ప్రత్యేక తరగతులు నిర్వహించి సిబ్బందికి ఎటువంటి సందేహాలు లేకుండా చూడాలన్నారు. రౌండ్ల వారీగా ఫలితాలను త్వరితగతిన ఇచ్చేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో డిఆర్ఓ సత్యనారాయణరావు, నోడల్ అధికారులు, ఎలక్షన్స్ సెల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

భూగోళ శాస్త్ర పరిశోధనలో
తూపల్లి జనార్ధన్‌కు పిహెచ్‌డి

విశాలాంధ్ర-మదనపల్లి: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం భూగోళ శాస్త్ర పరిశోధక విద్యార్థి టి. జనార్దన్ కు డాక్టరేట్ డిగ్రీ ప్రధానం చేసినట్లు యూనివర్సిటీ పరీక్షల విభాగపు నియంత్రణాధికారి ఎం. దామ్లా నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు .చిత్తూరు జిల్లా మునిసిపల్ పట్టణాల మురికివాడలపై అధ్యయనం- సామాజిక, ఆర్థిక సర్వే ఆంధ్రప్రదేశ్. అనే అంశంపై డాక్టర్ వై. సుజాత పర్యవేక్షణలో జనార్ధన్ తన సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఇది వరలో ఆయన తిరుపతి కార్పొరేషన్ లో మురికివాడలపై ప్రపంచీకరణ ప్రభావం. మరియు మురికివాడల ప్రజలకు ఆర్థిక వెసులుబాటు లేకపోవడానికి గల కారణాలపై అధ్యయనం అనే అంశాలపై,, రెండు జర్నల్స్ లో వ్యాసాలు ప్రచురించారు. ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎస్. వి. యూనివర్సిటీ సైన్స్ కమ్యూనికేషన్ పై నిర్వహించిన సెమినార్ లో పాల్గొన్నారు. ఇటీవల బెంగళూరు విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన 12వ అంతర్జాతీయ యాజిట్ సమ్మేళనంలో, డైనమిక్స్ ఇన్ అర్బన్ స్లమ్స్ తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పై అధ్యయనం అనే అంశంపై పరిశోధనా పత్రాన్ని సమర్పించారు. 25 సంవత్సరాల పైగా జర్నలిస్టుగా అనుభవం కలిగిన టి. జనార్ధన్ కు డాక్టరేట్ డిగ్రీ పొందడం పట్ల పలువురు మిత్రులు, శ్రేయోభిలాషులు అభినందించారు. ఎస్వీ యూనివర్సిటీ జనార్ధన్ కి డాక్టరేట్ అందించడంపై సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే నారాయణ, రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ, హరినాథ్ రెడ్డి, రామానాయుడు, జిల్లా కార్యదర్శి మురళి, చిత్తూరు జిల్లా కార్యదర్శి నాగరాజు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ ప్రసాద్, నరేంద్ర, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్ , ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారెడ్డి, పలువురు ప్రజా సంఘాల నాయకులు, జర్నలిస్టులు అభినందనలు తెలియజేశారు.

పిట్టర్ రంగచారిపై చర్యలు తీసుకోవాలి
సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కె మురళి

విశాలాంధ్ర-మదనపల్లి : మునిసిపల్ కార్యాలయంలో పిట్టర్ గా విధులు నిర్వహిస్తున్న రంగాచారి అనే ప్రభుత్వ ఉద్యోగి, సిటిఎం సమీప ప్రాంతంలో తన వ్యవసాయ క్షేత్రంలో మున్సిపల్ శానిటేషన్ విభాగంలో పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్లతో తన వ్యవసాయ పనులు చేయిస్తున్నారని, పత్రికల్లో రావడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ మున్సిపల్ కమిషనర్ గారి దృష్టికి తీసుకుపోవడానికి మునిసిపల్ కార్యాలయానికి వెళ్లారని, కమిషనర్ గారు అందుబాటులో లేరని అన్నారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ మదనపల్లి పట్టణంలో పారిశుధ్య కార్మికులు కొరత ఉందని,కార్మికుల పైన పని భారం పెరుగుతుందని, ఈ నేపథ్యంలో పిట్టర్ గా విధులు నిర్వహిస్తున్న రంగాచారి అనే ప్రభుత్వ ఉద్యోగి డైలీ వేజ్ వర్కర్లను తీసుకెళ్లి తన వ్యవసాయ పనులు చేయించడం సరైనది కాదని,ప్రభుత్వం వేల రూపాయలు జీతాలు ఇస్తూ ప్రజలకు సేవ చేయడానికి నియమిస్తే, అధికారులు తమ సొంత పనులు ఉపయోగించుకొని అధికార దుర్వినియోగం చేస్తున్నారని అన్నారు. మున్సిపల్ వర్కర్లు రాంగాచారి పొలంలో పనికి రాకుండా నిరాకరిస్తే నానా రకాల దుర్భాషలా దుతారని, మిమ్మలని వర్కర్స్ గా తొలగిస్తానని బెదిరిస్తాడని అన్నారు. రంగాచరి పొలంలో నిర్మించిన రేకుల షెడ్డు కు మున్సిపల్ కార్యాలయం చెందిన పైపులు ఉన్నాయని, అతను బోరు బావిలో కూడా మోటార్, పైపులు, మునిసిపల్ కార్యాలయంకు చెందినవే అని ఆరోపించారు. రంగాచారి పూర్తిగా అధికార దుర్వినియోగం చేశారని,మున్సిపల్ కమిషనర్ గారు స్పందించి దీనిపైన సమగ్రమైన విచారణ జరిపి,రంగాచారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఐ పార్టీగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ నాయకులు రెడ్డి,మాధవ్ పాల్గొన్నారు

తాగే నీరు సురక్షితమైతే మనమూ సురక్షితమే

విశాలాంధ్ర- పీలేరు: ప్రతికూల వాతావరణం దృశ్యా మనిషికి వ్యాధులులేని జీవితం సాధ్యపడాలంటే సురక్షితమైన నీరు,తాజా ఆహారం,తోనే సాధ్యం అని తలుపుల పి.హెచ్.సి ప్రధాన వైద్యాధికారి డాక్టర్ రమేష్ రెడ్డి అన్నారు.బుధవారం గాండ్లపల్లి గ్రామములో ప్రజలకు "సురక్షిత నీరు – ఆరోగ్యానికి మేలు" అంశముపై డాక్టర్ వారి బృందంతో కలిసి అవగాహన కల్పించారు. ప్రతికూల వాతావరణ మార్పు దృశ్యా ,అధిక వర్షాలకు నీళ్లవిరేచనాలు,కలరా,టైఫాయిడ్,పచ్చకామెర్లు,జిగత విరేచనాలు, పోలియో మొదలగు అంటువ్యాధులు చుట్టుముట్టే అవకాశం ఉందని,కావునవ్యాధులనుండి మనల్ని మనం కాపాడుకోవాలంటే,నీటిని కాచి వడగట్టి చల్లార్చిన నీటిని,మరియు శాస్త్రీయ పద్ధతిలో క్లోరినేషన్ విధానములో శుద్ధి చేసిన నీటిని త్రాగాలి, తాజా ఆహారం భుజించాలని,ఈగలు వాలిన పదార్థాలు తినరాదని,తినే ప్రతిసారి సబ్బుతో చేతులు రుద్ది కడగాలని, పరిసరాలు,వ్యక్తిగత శుభ్రత విధిగా పాటించాలని డాక్టర్ .రమేష్ రెడ్డి వివరించారు.కార్యక్రమంలో

కొండయ్య హెచ్ ఇ, ఏయన్ యం రేణుక,సి హెచ్ ఓ.రాజేశ్వరి, వెంకటరత్నం,సుధ,ఆశా, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో విద్యార్థులకు సమ్మర్ క్యాంప్

విశాలాంధ్ర-అట్లూరు : అట్లూరు శాఖా గ్రంథాలయం నందు బుధవారం సమ్మర్ క్యాంపులో 25 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల చేత ప్రార్థన చేయించడం, వ్యాయామం నీతి కథలు, పుస్తక పఠనం మరియు తెలుగులో డిక్టేషన్ తదితర ఆటలు ఆడించడం వంటి కార్యక్రమాలు నిర్వహించినట్లు గ్రంథాలయ అధికారి ఎం. సుధాకర్ తెలియజేశారు.

దివ్యాంగ చిన్నారుల నమోదు కోసం ఇంటింటా సర్వే

విశాలాంధ్ర-వేంపల్లె: సాధారణ పిల్లలతో పాటు సమానంగా దివ్యాంగ చిన్నారులు కూడా పాఠశాలలో నమోదు కొరకు వేంపల్లి మండల ఐఈఆర్టిలు యశోద, సుజాత ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహిస్తున్నారు. . మే 1వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు 40 రోజులపాటు సర్వే కొనసాగుతుందని ఎంఈఓ 1 జాఫర్ సాదిక్ గారు తెలిపారు. ఇందులో ఐఇఆర్టీలు అంగన్వాడి కేంద్రాలను, సచివాలయాలను, ఆశ వర్కర్లు సంప్రదించి వివరాలు సేకరించడం జరుగుతుందన్నారు. సమగ్ర శిక్షా ద్వారా అందుతున్నటువంటి సౌకర్యాలు దివ్యాంగ చిన్నారులకి ఎస్కార్ట్ , ట్రాన్స్పోర్టు, స్టైఫండ్ అలవెన్సు వాళ్ళకి కావాల్సినటువంటి ఉపకరణములు, ఉచిత వైద్య శిబిరంలు ఏర్పాటు , అదే విధంగా ప్రతి సోమవారం ఫిజియోథెరపీ క్యాంపు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఎంఈవో 2 స్టాలిన్ ఐజాక్ మాట్లాడుతూ ఇంకా మండలంలో కొంతమంది అవగాహన లేక ఇంటి వద్దనే దివ్యాంగ పిల్లలని ఉంచుకున్నారు వారిని గుర్తించి సమగ్ర శిక్ష ద్వారా వారికి అందుతున్నటువంటి సౌకర్యాలను వివరించి పాఠశాలలో చేర్పించాలని తెలిపారు. భవితా కేంద్రం ద్వారా దివ్యాంగ చిన్నారులు పదవ తరగతి ఇంటర్మీడియట్ కూడా ఉత్తీర్ణులు అయి ఉన్నారని తెలిపారు. దివ్యాంగ చిన్నారులు ఇంకా ఎవరైనా మండలంలో 5 సంవత్సరాలు లోపు అంగన్వాడి సెంటర్ నందు ఉన్న తెలియజేయమని అంగన్వాడి సూపర్ వైజర్ స్వర్ణలతను యశోద ఐఈఆర్టీ కోరగా తప్పకుండా అన్ని అంగన్వాడి సెంటర్ లకి తెలియపరుస్తానని అన్నారు. ఎవరైనా దివ్యాంగ చిన్నారులు 18 సంవత్సరం లోపు ఉంటే ఐ.ఈ.ఆర్.టి లును సంప్రదించి సాధారణ పాఠశాలలో అలాగే భవిత కేంద్రంలో నమోదు చేయించాలని కోరారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

ఎలాంటి కఠిన పరిస్థితులనైనా దీటుగా ఎదుర్కొంటాం

మాబ్ ఆపరేషన్ డ్రిల్ నిర్వహించిన జమ్మలమడుగు పోలీసులు

విశాలాంధ్ర-జమ్మలమడుగు : సార్వత్రిక ఎన్నికలు -2024 కౌంటింగ్ నేపథ్యంలో పోలీసు సిబ్బంది సమయస్ఫూర్తిగా వ్యవహరిస్తూ శాంతిభద్రతలను పరిరక్షించటమే ధ్యేయంగా వై.ఎస్.ఆర్ జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఐపియస్ ఆదేశాల మేరకు ప్రొబేషనరీ డి.ఎస్పీ శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఆర్మ్డ్ రిజర్వు పోలీస్ సిబ్బంది బుధవారం జమ్మలమడుగు లోని పాత బస్ స్టాండ్ వద్ద పోలీస్ సిబ్బందితో "మాబ్ ఆపరేషన్"మాక్ డ్రిల్ నిర్వహించారు. ఏదైనా అవాంఛనీయ సంఘటనలు జరిగినా, హింసాత్మక చర్యలకు పాల్పడినా, ఎవరైనా అల్లర్లు చేస్తున్న సమయాల్లో ఎలా స్పందించాలి, జన సమూహాలను కంట్రోల్ చేయుటకు మొదటగా వార్నింగ్ ఇచ్చుట, అది వినకపోతే మెజిస్ట్రేట్ అనుమతితో టియర్ గ్యాస్ ప్రయోగించుట, ఉద్రిక్త పరిస్థితుల్లో తనను తాను రక్షించుకుంటూ లాఠీ చార్జ్, ఆ తర్వాత ఫైర్ డిపార్ట్మెంట్ వారితో వాటర్ కెనాన్ ప్రయోగించుట, ప్లాస్టిక్ పెల్లెట్స్ ఫైరింగ్, అప్పటికి పరిస్థితి అదుపులోకి ఫైరింగ్ చేయుట వంటివి డెమో ద్వారా ప్రదర్శించారు. జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తూ విధ్వంసానికి ప్రయత్నించే అల్లరి మూకలను అణచి వేసేందుకు, అత్యవసర సమయంలో పరిస్థితిని అదుపులోకి తీసుకొని వచ్చేలా ప్రత్యేక టీములు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రశాంత వాతావరణంలో ప్రజాజీవనం జరిగేలా పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉంటున్నారని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా అల్లర్లు గొడవలు సృష్టించే వ్యక్తుల పట్ల చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని పోలీసులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ ఆనంద్, జమ్మలమడుగు అర్బన్ సి.ఐ కరుణాకర్, రూరల్ సి.ఐ గోపాల్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఆగని మట్టి అక్రమ రవాణా..?

అధికారపార్టీలో అంతర్గతపోరు..రోజురోజుకు రాజుకుంటున్న రగడ

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె పంచాయతీ పరిధిలో మట్టి అక్రమ రవాణా ఆగలేదు. అధికారులు చేతులెత్తేయడంతో అధికారపార్టీకి చెందిన ఇరువురు నాయకులు పరస్పర వాగ్వాదానికి దారితీసింది. ఒకేపార్టీకి చెందిర వైసీపీ నాయకులు మధ్య మట్టి చిచ్చుపెట్టడం సర్వత్రా చర్చనీయాంశమైంది. ఈ సంఘటన బుధవారం మట్టి తవ్వకాల వద్ద ఇరుపార్టీల నాయకుల మధ్య పరస్పర విమర్శలకు దారితీసింది. తాను 300 ఎకరాలు లీజుకు తీసుకున్నానని ఇదంతా తనదేనంటూ ఎంపీటీసీ భారతి మట్ట స్థలానికి చేరుకుంది. అక్కడే ఉన్న వైసీపీ కార్యకర్త ఓబులేసు తమ భూముల్లో మట్టి తోలుకోవడం ఏమిటనీ భారతిని ప్రశ్నించారు. ఈ విషయంలో ఇరువురు మధ్య వాగ్వాదం తారాస్థాయికి చేరింది. అంతు తేలుస్తానంటూ ఒకరిపై మరొకరు సవాళ్లు విసురుకున్నట్లు తెలుస్తోంది. అయితే సంబంధిత అధికారులు మట్టి విషయం తమకేమి తెలియదంటూ ఒకరిపై ఒకరు వేసుకోవడంతో మట్టి అక్రమ రవాణాకు ఆజ్యం పోసింది. వివాదం తేల్చాసిన అధికారులే ఇలా మిన్నుకుండిపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. పరిస్థితి ఇలాగే కొనసాగితే సమస్య మరింత జటిలమయ్యే అవకాశం ఉంది. అధికారులు జోక్యం చేసుకుని పరిస్థితి అదుపులోకి వచ్చేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉంది.

వైసీపీ పథకాలన్నీ బోగస్: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: వైసీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలన్నీ వట్టి బోగస్ అని పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ కాంగ్రెస్ మానస పథకం.2007 లో ప్రారంభించబడిందన్నారు. కాంగ్రెస్ పాలనలో విజయవంతంగా అమలు అయిందన్నారు. జగన్ పాలనలో అనారోగ్యశ్రీ అయింది.పేరుకే నవరత్నం. ఆచరణలో నకిలీ రత్నంగా మారిందన్నారు. గత ఆగస్టు నుండి నెట్ వర్క్ ఆసుపత్రులకు బిల్లులు చెల్లించలేదు.రు 1500 కోట్ల బిల్లులు పెండింగ్.లో ఉన్నాయన్నారు. నెట్ వర్క్ ఆసుపత్రులు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాయని తెలిపారు. .ఈరోజునుండి ఆరోగ్యశ్రీ సేవలు బంద్ చేశాయని వెల్లడించారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించాలి.ఆరోగ్యశ్రీ సేవలు పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు.

లక్ష్మీ నరసింహ స్వామి జయంతి..భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర-వల్లూరు : లక్ష్మి నరసింహ స్వామి జయంతిని పురస్కరించుకొని భక్తులకు అన్నదాన కార్యక్రమం ముదుగోటి వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. బుధవారం మండల కేంద్రంలోని వల్లూరులో వెలసిన లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి ఊరేగింపు నిర్వహించారు.భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈకార్యక్రమంలో ముదుగోటి మల్లికార్జున్, చింతకొమ్మదిన్నె హరిబాబు ,పవన్ కుమార్, వెంకటేష్ ,మునేంద్ర ,శేఖర్, వినయ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అ సంఘటన చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు -సీఐ

విశాలాంధ్ర-రామాపురం:రాబోయే ఎన్నికల ఫలితాల దృశ్య ప్రజలు గ్రామాల్లో ఎలాంటి నేరాలకు అవంతినే సంఘటనలకు పాల్పడవద్దని అలాంటి పడితే పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవని సీఐ లక్కిడిపల్లి సిఐ జీవన్ గంగనాథ్ బాబు అన్నారు.అన్నమయ్య జిల్లా పోలీస్ ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు రాబోయే ఎన్నికల ఫలితాల దృష్ట్యా లక్కిరెడ్డిపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ జీవన్ గంగానంద్ బాబు, బిఎస్ఎఫ్ కేంద్ర బలగాలు, రామాపురం ఎస్ ఎల్ విలక్షి ప్రసాద్ రెడ్డి మరియు సిబ్బంది, బుధవారం శుద్ధ మల్ల పంచాయతీ దూదేకులపలి,లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి, కల్పనాయుని చెరువు గ్రామము లో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. రాబోయే ఎన్నికల ఫలితాల దృష్ట్యా ప్రజలు గ్రామాలలో ఎలాంటి నేరాలకు, అవాంఛనీయ సంఘటనలకు పాల్పడవద్దని, ఎవరైనా అట్లు ప్రవర్తించిన వారిపై కేసులు నమోదు చేస్తామని, అవసరమైన వారిపై హిస్టరీ షీట్ కూడా ఓపెన్ చేస్తామని, చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

విద్యాదీవెన డబ్బులు పూర్తిస్థాయిలో విడుదల చేయండి :టీఎన్ఎస్ఎఫ్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్ర ముఖ్యమంత్రి బటన్ నొక్కి దాదాపు మూడు నెలలు కావస్తున్నా జగనన్న విద్యా దీవెన డబ్బులు అందక పలువురు విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జా తిరుమలేష్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం కడప నగరంలోని టిఎన్ఎస్ఎఫ్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తిరుమలేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న విద్యాదీవెన ఆర్భాటంగా ప్రవేశపెట్టినప్పటికీ ఆ పథకం ఐదేళ్లలో ఏ ఒక్క విద్యార్థికి సక్రమంగా సమయం ప్రకారం వేసిన దాఖలాలు లేవన్నారు. ఈ సంవత్సరం మార్చి 1న సీఎం జగన్ కృష్ణాజిల్లా పామూరులో ఎంతో ప్రచార ఆరబాటం చేసుకొని జగనన్న విద్యాదీవెన సొమ్మును విడుదలకు బటన్ నొక్కారు. బటన్ నొక్కి మూడు నెలలు కావస్తున్నా అరకొర విద్యార్థులకు మాత్రమే విద్యా దీవెన అందింది. అధిక మొత్తంలో మిగిలిన డిగ్రీ, ఇంజనీరింగ్, నర్సింగ్ చదువుతున్న విద్యార్థులకు అందలేదన్నారు. కళాశాలల యాజమాన్యాల నుంచి ఫీజు ఒత్తిళ్లు అధికమై విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. విద్యాదీవెనను నమ్ముకుని అభ్యసిస్తున్న విద్యార్థులకు పరీక్షల సమయంలో ఫీజు కడితేనే హాల్ టికెట్లు ఇస్తామని కళాశాల యాజమాన్యాలు తెగేసి చెప్తున్నారన్నారు. దీనివల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాదీవెన సొమ్ము వస్తుందనే నమ్మకంతో చదివిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేయడం మంచిది కాదని వెంటనే పూర్తిస్థాయిలో విద్యాదీవెన వసతి దీవెన డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ నాయకులు ఏటూరి లోకేష్, శివ పాల్గొన్నారు.

పోలీసుల కార్డెన్ సెర్చ్



విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ మండలంలోని ఉప్పతి వారి పల్లి గ్రామంలో అట్లూరు మండలంలోని కమలాకూరు గ్రామంలో బద్వేల్ రూరల్ ఎస్సై రవికుమార్ అట్లూరి ఎస్సై వారి సిబ్బంది సహాయంతో సదురు రెండు గ్రామాలు యందు కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించి సదురు గ్రామాలలోని ప్రజలతో మీటింగ్ నిర్వహించి రాబోవు ఎన్నికల ఫలితాలను దృష్టిలో ఉంచుకొని ప్రజలు ఎవరూ కూడా అల్లర్లు సృష్టించకూడదని ఎలక్షన్ కోడ్ నియమాలను ఉల్లంఘించకూడదని తెలుపుతూ ఏవైనా అవాంఛనీయ సంఘటనకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడమైనది. ఇందు వెంట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విశిష్ట కవిత్వాన్ని ఆవిష్కరించిన వేటూరి : ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : వేటూరి సుందర రామమూర్తి అత్యంత ప్రతిభావంతుడైన కవియని, తెలుగు సినిమా పాటల్లో ఆయన విశిష్టమైన కవిత్వాన్ని పండించారని, సినిమా పాటల్లో ఆయన రాసినంత గొప్ప కవిత్వం మరొకరు రాయలేదని ఆచార్య మూల మల్లికార్జురెడ్డి అన్నారు. వేటూరి వర్ధంతిని పురస్కరించుకొని వైయస్సార్ జిల్లా రచయితల సంఘం వారు బుధవారం కడప రాజీవ్ కల్చరల్ క్లబ్బులో వేటూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ వేటూరి కే.విశ్వనాధ్ దర్శకత్వంలో ఓ సీత కథ ద్వారా సినిమా రంగానికి పరిచయమై వేలాది పాటలు రాసి గొప్ప కీర్తి నార్జించారన్నారు. డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి మాట్లాడుతూ పదాల పొందికలోను, బావుకత లోను ఆయన పాటలు ఎంతో బాగుంటాయని, సాగర సంగమం, శంకరాభరణం సినిమాల్లో పాటలు ఆయనకు అజరామరణమైన కీర్తిని తెచ్చాయని అన్నారు.ప్రసిద్ధ రంగస్థలం నటులు ఏ.విశ్వనాధ్ రెడ్డి మాట్లాడుతూ అడవి రాముడు, మల్లెపువ్వు, సిరిసిరిమువ్వ,సప్తపది,సీతాకోకచిలుక, స్వాతిముత్యం, సితార, మేఘసందేశం సినిమాల్లో వేటూరి గొప్ప పాటలు రాశారన్నారు. మరో రంగస్థలనటులు ఏ. గంగయ్య మాట్లాడుతూ వేటూరిని ఆరు నంది పురస్కారాలు వరించాయని,

ఆయన మరెన్నో ఉత్తమ పురస్కారాలు అందుకున్నారని అన్నారు. కార్యక్రమంలో మందల మురళి, తిప్పలూరు ఓబులేసు, వీరదాసరి ప్రకాశం,జ్యోతి జార్జి,బి. బాలఓబయ్య, ఏ.గంగయ్య, తపలిస్ట్ గంగయ్య, టి.నారాయణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు గెలుపు కోసం అబ్బిరెడ్డిస్వామికి పూజలు

ఎంపీపీ ఇంచార్జి పోతిరెడ్డి రెడ్డయ్య

విశాలాంధ్ర-అట్లూరు :మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రరాష్ట్రంలో అధికారం చేపట్టాలని, అలాగే బద్వేల్ నియోజకవర్గంలో బొజ్జరోశన్న గెలుపు కోసం అట్లూరు మండలం ఎంపీపీఇన్చార్జి పోతిరెడ్డి రెడ్డయ్య కుటుంబ సభ్యులు అవధూత అబ్బిరెడ్డి స్వామిని ప్రార్థించారు. మే 13 జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రెడ్డయ్య కుటుంబ సభ్యులు బంధువులతో పాటు రెడ్డయ్య యూత్ వర్గీయులు యూత్ లీడర్ బాలకృష్ణ లు తమ ఓటు హక్కును వినియోగించు కొన్న కుటుంబ సభ్యులంతా ఓట్లు వేశారు. అనంతరం అట్లూరు క్రాస్ రోడ్డు వద్ద బుధవారం శ్రీ అవధూత అబ్బిరెడ్డి స్వామి ఆలయానికి , మరియు పెంచలకోనకు వెళ్లి పెనుసిల లక్ష్మి నరసింహ స్వామి ఆలయం లో అక్కడ కూడా ప్రత్యేక పూజలు చేసి ఉమ్మడి అభ్యర్థి బొజ్జ రోశన్న ఎమ్మెల్యేగా గెలుపొందాలని, అలాగే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని వేడుకున్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగనె యువత నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి రుషికేశవ, పాతట్లూరు ఈశ్వర్ రెడ్డి, మున్నూరు నరసింహ, అశోక్, సుబ్బరాయుడు, హరికృష్ణ, గోపయ్య, గోపి తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడండి

విశాలాంధ్ర-రామాపురం : జీవవైద్యయాన్ని పరిరక్షించి పర్యావరణాన్ని కాపాడాలని జీవ వైవిధ్య పరిరక్షణ అవార్డు గ్రహీత సూరం శ్రీదేవి అన్నారు ఆమె ప్రపంచ జీవ వైవిధ్య పరిరక్షణ దినోత్సవ సందర్భంగా బుధవారం మండలంలోని వ్యవసాయానికి పనికిరాని బంజరు భూముల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవ మునుగడకు జీవనాధారం మొక్కలే అని మొక్కలు లేనిదే మానవ జీవితం కడు దుర్భరం అవుతుందని మొక్కలు విరివిగా నాటడం వల్ల జీవకోటికి ప్రాణవాయువు పుష్కలంగా లభిస్తుందని భూమి మీద ఉండే చెడు వాయువులను మొక్కలు పీల్చి శుద్ధి చేయడంలో మొక్కలు ఎంతగానో సహాయపడతాయని ఆమె అన్నారు భూమి మీద ఆక్సిజన్ పెరగాలన్న కార్బన్డయాక్సైడ్ శాతం తగ్గాలన్న మొక్కలే కారణమని వీటిని విరివిగా పెంచడం వలన ఆరోగ్యం జీవనశైలి సులభతరం అవుతుందని ఆమె అన్నారు ప్రకృతి విపత్తులకు కారణం జీవవైవిధ్యంలో తేడా రావడం వలననే సునామీలు భూకంపాలు ఎల్ నీనోళ్లు ఓజోన్ పొర దెబ్బ తినడం లాంటివి జరిగి పెద్ద ఎత్తున ప్రాణా నష్టం జరిగే అవకాశాలు ఉన్నాయని జీవ వైవిధ్యం పై శ్రద్ధ చూపి ఖాళీగా ఉన్న బీడు మరియు బంజరు భూముల్లో ప్రభుత్వ కార్యాలయాల వద్ద గుట్టలు కొండల వాగులు వంకలు పుట్టలు గుట్టలు కొండ వాలు వద్ద మనిషికొక చెట్టు ఊరికి ఒక వనం లాగా నడుంబిగించి హరిత ప్రపంచంగా తీర్చిదిద్దినప్పుడే జీవనశైలి బాగుంటుందని ఆమె అన్నారు చెట్టు నాటడం వల్ల వర్షాలు బాగా పడి భూతాపం తగ్గి భూమి మీద హరిత మయం అవుతుందని ఆమె అన్నారు మొక్కలే ప్రగతికి మెట్లని ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచే కార్యక్రమాన్ని చేపట్టాలని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ మండల యాంకర్ సూరం వెంకట్రామిరెడ్డి గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

మొలకల పౌర్ణమికి ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర-తొండూరు: పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా గురువారం నిర్వహించే మొలకల పౌర్ణమికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తారు. ఉగాది పండు తర్వాత ఖరీఫ్ సీజన్‌కు ముందు వచ్చే పౌర్ణమిని మొలకల పున్నమి అని పిలుస్తారు. ఏడాదిలో శ్రావణమాసం, కార్తీకమాసం, మాఘమాసం నెలల్లో వచ్చే పౌర్ణమి తరహాలో మొలకల పౌర్ణమి వేడులకు నిర్వహిస్తారు. ఈ వేడుకలకు ముఖ్యంగా మహిళలు ప్రాధాన్యతనిస్తారు. ఈ వేడకలకు సంబంధించి పురాతన కాలం నాటి చరిత్ర ఉంది. పౌర్ణమి నెలరోజుల ముందు యువతులు పొరుగు గ్రామాలకు వెళ్లి ధాన్యాన్ని సేకరిస్తారు. ఈ ధాన్యం సేకరించే సమయంలో యువతులు ఆలపించే జానపద గేయాలు అద్భుతంగా ఉంటాయి. సేకరించిన నవధాన్యలను కుంపట్ల నారు పోస్తారు. పౌర్ణమి రోజున మహిళలు బావుల వద్ద లేదా నాగులకట్ట వద్ద నోమునోస్తారు. కొంత మంది మహిళలు ఉపవాస దీక్షలు కూడా పాటిస్తారు. పౌర్ణమి నాటికి ఏపుగా పెరిగన మొక్క ఆధారంగా ఖరీఫ్‌లో పంటలు వేస్తారు. వ్యవసాయానికి ఈ పౌర్ణమి వేడుకలు అనుసంధానం కలిగి ఉందని అర్థమవుతోంది. పూర్వపు రోజుల్లో ఇటువంటి వేడుకల ఆధారంగా పంటలు సాగించేవారు. రైతు పంటలకు మొలకల పౌర్ణమి వేడుకలు

అద్దంపడతాయి. హైందవ సంప్రదాయంలో ప్రతి పండుగ శుభశకునాలకు ప్రతీకగా నిలుస్తుంది. గురువారం జరుపుకునే మొలకల పౌర్ణమి వేడుకలు మంచి ఫలితాలు అందించాలని, పసిడి రాజులతో తులతూగాలని, ఆయురారోగ్యాలతో పాటు బోగభాగ్యాలను ప్రసాదించాలని ఆశిద్దాం.